www.aksharadarbar.com
శుక్రవారం 26, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :147 | పేజీలు : 04 | వెల : 05

వీరులారా వందనం

- ద్రాస్‌లో అమరవీరులకు మోదీ ఘన నివాళి
- భారత్ - పాక్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు శ్రద్ధాంజలి

04

- రాజకీయ కక్షతోనే ఎత్తిపోతలను ప్రారంభించడం లేదు
- కేసీఆర్ ను బదనం చేయాలనే ప్రయత్నం
- రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాళేశ్వరం సందర్శన
- లక్ష్మీ పంప్ హౌస్, మేడిగడ్డ బ్యారేజీ క్షేత్రస్థాయిలో పరిశీలన

డెడ్ లైన్

ఆగస్టు 2

- అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు పంపింగ్ మొదలు పెట్టాలి
- లేదంటే 50 వేల మంది రైతులతో మేమే పంపులను ఆన్ చేస్తాం

అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్ హౌస్ లు ఆన్ చేసి బీడు భూములకు నీళ్లు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో కేసీఆర్ ను బదనాం చేయాలనే పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. ఆగస్టు 2తో ముగిసే అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్ హౌస్ లు ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు సందర్శనలో భాగంగా కేటీఆర్ శుక్రవారం మహదేవపూర్ మండలంలో కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్‌తో పాటు మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. అంతకుముందు కాళేశ్వరంలో కేటీఆర్ బృందం కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని గోదావరి నది వద్ద పూజలు నిర్వహించింది. పంపు హౌస్, బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువని అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు.

04

– అక్షర దర్బార్, మహదేవపూర్

నిరుద్యోగులకు అండగా ఉంటా..

- 90 రోజుల్లో మరో 30 వేల కొలువులు
- ఏడాది తిరక్కముందే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తం
- చర్చలకు మంత్రులు రెడీ.. మీ అన్నగా నేను సిద్ధమే..
- ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం రేవంత్ రెడ్డి

04

ఆదమరిస్తే అంతే..!

- యమగండంగా మారిన పెద్దకోడపాక పరకాల రోడ్డు
- పట్టించుకోని అధికారులు

02

సారలమ్మ పూజారి సంపత్ మృతి

- అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస
- మొన్న సమక్క ప్రధాన పూజారి
- మేడారంలో వరుసగా ఇద్దరు పూజారుల మృత్యువాత

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఆదమరిస్తే అంతే..

- యమగండంగా మారిన పెద్దకోడపాక పరకాల రోడ్డు
- పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్, పరకాల : అడుగు అడుగుకో గుంత.. ఆదమరిస్తే అంతే సంగతులు.. వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్ద కోడపాక పరకాల రోడ్డంతా గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో నాల కుంట దగ్గర రోడ్డు పూర్తిగా తెగిపోయింది, అదేవిధంగా ముప్పని చెరువు కల్వర్టు దగ్గర ఒక సైడ్ రోడ్డు కొట్టుకుపోయి పాడైంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఆ గుంతలలో వర్షపు నీరు చేరి వాహనం నడపలేని పరిస్థితి తయారైంది. వాహనదారులు ఒక గుంతను తప్పించబోయి మరో గుంతలో పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలను తప్పించబోయి ఎన్నో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ప్రమాదంలో చాలా మంది వ్యక్తులు గాయల పాలైనారు. ప్రతినిత్యం ఏదో ఒక ప్రమాదం ఆ రోడ్డుపై జరుగుతూనే ఉంది. బుధవారం సాయంత్రం కారు ప్రమాదానికి గురై అందులోని వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అడుగులోతు గుంతలు ఏర్పడిన పట్టించుకునేవారు కరువయ్యారు. ఇది పరకాల – హన్మకొండ ప్రధాన రోడ్డుకు కలిపే ప్రధాన రహదారి. ఈ దారి వెంబడి ములుగు నుండి శాయంపేట ఆత్మకూరు మండలాల పలు గ్రామాల ప్రజలు నిత్యం పరకాలకు, హన్మకొండకు వెళుతుంటారు. అలాంటి రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో జనం పాలకులపై దుమ్మెత్తిపోస్తున్నారు. చీకట్లో వాహనం నడపడం చాలా కష్టంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనం లైట్ల వెలుతురుకు గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. జనం ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రోడ్డుకోసం జనాలు రోడ్డుపైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ బడ్జెట్‌లో వరంగల్‌కు గుండు సున్నా

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో మన వరంగల్ జిల్లాకు బడ్జెట్ కేటాయించకుండా వరంగల్లు అభివృద్ధిని దూరంగా పెట్టేందుకు చేస్తున్న కుట్రకు నిరసనగా శుక్రవారం బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రెండవ అతిపెద్ద జిల్లా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు కేటాయించకుండా జిల్లాను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, దగ్గు విజేందర్ రావు, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు శారద, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, పాలకుర్తి తిరుపతి, ముత్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి తల్లి చందుపట్ల రాధమ్మ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి రాధమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన కొలనుపాక రాజవీరయ్య, శ్రీరామోజు వీరాచారి, యత్రం సత్యమ్మ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవిని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కార్గిల్ విజయాన్ని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలి

బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా కార్గిల్ దివస్

నర్సంపేట, అక్షర దర్బార్ : భారత సైనికులు సాధించిన కార్గిల్ విజయాన్ని ప్రతి విద్యార్థి విజయస్ఫూర్తిని ఆకలింపు చేసుకోవాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం మండలంలోని లక్నేపల్లిలో గల బాలాజీ టెక్నో స్కూల్లో కార్గిల్ విజయ దివస్" ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర జవానుల యొక్క గొప్పదనాన్ని ఎన్ సీసీ విద్యార్థులు స్కిట్ రూపంలో ఆకట్టుకునేలా ప్రదర్శవలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో భారత దేశం ఘనవిజయం సాధించడంలో భారత సైనికుల కృషి అభినందనీయమన్నారు. కార్గిల్ దివస్ ను పురస్కరించొని ప్రతి సంవత్సరము టెక్నో స్కూల్ లో ఎన్ సీసీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశానికి సేవ చేయాలని సూచించారు. ఎన్ సీసీ విద్యార్థుల రూపంలో దేశ సేవ చేసే అవకాశాన్ని గొప్ప అవకాశంగా భావించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ఎన్ సీసీ థర్డ్ ఆఫీసర్ ఎండీ రియాజుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్ రెడ్డిని కలిసిన దొంతి

నర్సంపేట, అక్షర దర్బార్ : తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దుర్వతి మాధవరెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం ఆయన చాంబర్లో వారిని కలిసి మొక్కను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి ఎమ్మెల్యేలు పొలం అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, చైర్మన్ ఇనుగల వెంకట్రామ్ రెడ్డి, పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు , నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ లతో నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

అక్షర దర్బార్, సంగెం : బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఇటీవల మరణించగా వారి స్వగ్రామం సంగెం గుంటూరుపల్లి గ్రామంలో వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అదేవిధంగా గురువారం మృతి చెందిన తీగరాజుపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఇటికాల బాబురావు కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట గండె వెంకటేశ్వర్లు, జడ్పిటిసి గూడా సుదర్శన్ రెడ్డి,పసునూరి సారంగపాణి, మాజీ ఎంపీటీసీ రంగరాజునరసింహస్వామి,లక్ష్మణరావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నూతన పశువైద్యాధికారిగా అజ్మీర శ్రీరామ్..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలానికి నూతన పశు వైద్యాధికారిగా అజ్మీర్ శ్రీరామ్ శుక్రవారం రోజు పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలో పనిచేసే నడికూడకు బదిలీ అయినట్లు తెలిపారు. నడికుడ మండల రైతులందరికి అందుబాటులో ఉండి సేవలు చేస్తానని తెలిపారు.

రిక్రూట్‌మెంట్ పారదర్శకంగా జరగాలి

వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

మాట్లాడుతున్న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, అక్షర దర్బార్ : ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కాలేజీలో నియామకాల రిక్రూట్ మెంట్ పారదర్శకంగా జరగాలని వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, నూతన హాస్పిటల్ ను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ దామర చెరువు దగ్గర నిర్మించిన 250 పడకల హాస్పిటల్, మెడికల్ కాలేజీని నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రూ.63.33 కోట్లతో విడుదలైన నిధులతో నిర్మించిన హాస్పిటల్ ను పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీలో రిక్రూట్ మెంట్ లో అక్రమాలు జరిగాయని విచారణ చేపట్టి ఉద్యోగాలని ఉద్యోగ నియామకాల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు చూడాలన్నారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల సభ్యులను రిక్రూట్ మెంట్ లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నవోదయ అవుట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్ మెంట్ లో అవకతవకలు జరుగుతున్న విషయంలో జోక్యం చేసుకొని వెలికి తీయాలి అన్నారు. వివిధ విభాగాల్లో ఖాళీగా వున్న 110 పోస్టులను నర్సంపేటలో స్థానికంగా అర్హత కలిగిన యువతి యువకులను రిక్రూట్ మెంట్ చేసుకోవాలన్నారు. 32 పోస్టులకు రిక్రూట్ మెంట్ ఎలా చేశారు అని అధికారులను నిలదీసి సంబంధిత రిక్రూట్మెంట్ వివరాలు తెలపాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గ అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులకు ఈ హాస్పిటల్, మెడికల్ కాలేజీలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహా రాములు, వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడు శీలం రాంబాబు గౌడ్, 2వ వార్డు కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్, 17 వ వార్డ్ కౌన్సిలర్ గోల్య నాయక్, నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ధరణికి శాశ్వత పరిష్కారం చూపాలి

ధరణి సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, అక్షరదర్బార్ : ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఈ అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం సచివాలయంలో ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సవరణలపై ప్రజాభిప్రాయం తీసుకోవాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ధరణి అధ్యయన కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సారలమ్మ పూజారి
సంపత్ మృతి

అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస

మొన్న సమక్క ప్రధాన పూజారి

మేడారంలో వరుసగా ఇద్దరు పూజారుల మృత్యువాత

ములుగు, అక్షర దర్బార్ : మేడారం సారలమ్మ పూజారి కాక సంపత్ మృతి చెందారు. ములుగు జిల్లా సమ్మక్క - సారలమ్మ తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధి కన్నెపల్లి గ్రామానికి చెందిన సంపత్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈక్రమంలోనే చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. సంపత్ మరణంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, ఇటీవలే మేడారం సమ్మక్క దేవత ప్రధాన పూజారి మల్లెల ముత్తయ్య (50) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కొద్ది రోజుల వ్యవధిలోనే మేడారంలో ఇద్దరు పూజారులు వరుసగా మృత్యువాత పడటం గమనార్హం.

రెడ్డి జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా విక్రంరెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు: మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి రెడ్డి జాగృతి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. విక్రంరెడ్డి తొర్రూరు రెడ్డి సంఘం అధ్యక్షుడు, రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా రెడ్డి సంక్షేమం కోసం పాటుపడ్డాడని రాష్ట్ర నాయకత్వం గ్రహించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి కులస్తుల సంక్షేమం కోసం పాటుపడతానని, రెడ్డి కులస్తులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గణపురం ఎస్ఐగా అశోక్
నూతన బాధ్యతల స్వీకరణ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గణపురం నూతన ఎస్సైగా అశోక్ నూతనంగా బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. గణపురం ఎస్ఐగా పనిచేసిన సాంబమూర్తిని భూపాలపల్లి సీసీఎస్ ఎస్సైగా బదిలీ కాగా, ఈయన స్థానంలో ములుగు వీఆర్ లో ఎస్సైగా పనిచేస్తున్న అశోక్ ను గణపురం ఎస్ఐగా పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేసిన విషయం విధితమే. ఈ మేరకు ఎస్సై అశోక్ నూతన బాధ్యతలను స్వీకరించారు.

ఎండు గంజాయి దహనం

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమ ఎఫ్సీ గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 2020 నుంచి 25 కేసుల్లో రూ.ఒక కోటి 59 లక్షల విలువ గల 636 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు ఉత్తర్వుల ప్రకారం.. హన్మకొండ సుబేదారీలోని కాకతీయ మెడికల్ వద్ద సైంటిఫిక్ పద్ధతిలో దహనం చేసినట్లు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, జిల్లా పరిధిలోని రిజర్వు ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు, పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు తహసీల్దార్ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. గణపురం తహసీల్దార్ గా పనిచేస్తున్న ఆర్. మురళీధర్ రావు, చిట్యాల తహసీల్దార్ ఎండీ ఖాజా మైనుద్దీన్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. రేగొండ తహసిల్దార్ పనిచేస్తున్న ఎం. సత్యనారాయణస్వామిని గణపురం తహసిల్దారుగా, వెయిటింగ్ లో ఉన్న సూపరింటెండెంట్ కే .శ్వేతను రేగొండ తహసిల్దార్ గా బదిలీ అయ్యారు పలిమేల తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎన్. హేమను చిట్యాల తహసిల్దార్ గా బదిలీ అయ్యారు భూపాలపల్లి మండల నాయబ్ తాసిల్దారుగా పనిచేస్తున్న ఎం. అనిల్ ను పలిమెల ఇన్చార్జి తహసిల్దార్ గా, వెయిటింగ్ లో ఉన్న నాయబ్ తహసిల్దార్ పి అంజలిని భూపాలపల్లి మండల నాయబ్ తాసిల్దారుగా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు.

అతివేగం ప్రాణాంతకం

భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అతివేగంగా వాహనాలు నడపడం ప్రాణంతకమని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వాహనదారులతో సమావేశమై మాట్లాడారు. లారీ, బస్సు, కారు, జీపు మొదలైన వాహనాలు నడిపే డ్రైవర్లు అతివేగంగా వెళ్లరాదని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని అన్నారు. గురువారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైసమ్మ గుడి వద్ద మైదమ్ కిరణ్ కుమార్ అనే వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా కారు నడపడం వలన కారు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తా కొట్టిందన్నారు. ఈ విషయమై కేసు కూడా నమోదు చేశామని సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

బోనాల జాతర

అక్షర దర్బార్ , జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా కేటికే ఓసీపీ-2 గని వద్ద దుర్గామాత దేవాలయంలో ఘనంగా బోనాల పండుగను 20 శుక్రవారం గని వద్ద దుర్గామాత దేవాలయంలో ఘనంగా బోనాల పండుగను శుక్రవారం నిర్వహించారు. మహిళల అధిక సంఖ్యలో బోనాలతో దుర్గామాతను మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేటికే ఓసీపీ-2, ఓసీపీ-3 గని మేనేజర్లు కృష్ణప్రసాద్, భిక్షమయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ ప్రశాంత్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

డెడ్ లైన్ ఆగస్టు 2

- రాజకీయ కక్షతోనే ఎత్తిపోతలను ప్రారంభించడం లేదు
- కేసీఆర్ ను బదనం చేయాలనే ప్రయత్నం
- రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాళేశ్వరం సందర్శన
- లక్ష్మీ పంపు హౌస్, మేడిగడ్డ బ్యారేజీ క్షేత్రస్థాయిలో పరిశీలన

అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు పంపింగ్ మొదలు పెట్టాలి

లేదంటే 50 వేల మంది రైతులతో మేమే పంపులను ఆన్ చేస్తాం

అక్షర దర్బార్, మహదేవపూర్: అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేసి బీడు భూములకు నీళ్లు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో కేసీఆర్‌ను బదనాం చేయాలనే పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. ఆగస్టు 2తో ముగిసే అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు సందర్శనలో భాగంగా కేటీఆర్ శుక్రవారం మహదేవపూర్ మండలంలో కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్ తో పాటు మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. అంతకుముందు కాళేశ్వరంలో కేటీఆర్ బృందం కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని గోదావరి నది వద్ద పూజలు నిర్వహించింది. పంపు హౌస్, బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువని అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు.

నీరు వృథాగా కిందకు

కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చని సూచించారు. 15 టీఎంసీలతో కొండపోచమ్మ సాగర్, 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నామని తెలిపారు. లక్ష్మీ పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారని మండిపడ్డారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వంరం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోందన్నారు .

బదనాం చేయడానికే

గోదావరిలో నీరుంది కానీ ప్రభుత్వానికి నీరిచ్చే మనసు లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం జలాల కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. పంప్‌హౌస్‌లు ఆన్ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంజినీర్లు చెప్పారని మాజీ మంత్రి తెలిపారు. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయన్న ఆయన పంప్‌హౌస్‌లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బదనాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తామని తెలిపారు. పాలేరు, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి, పాలకుర్తి, మహబూబాబాద్, డోర్నకల్, ఆదిలాబాద్, హుజూరాబాద్, హుస్నాబాద్, గజ్వేల్, భువనగిరిలోని రైతులతో ఇక్కడికి వచ్చి పంప్ హౌస్ ఆన్ చేస్తాం. రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీళ్లు ఎత్తిపోస్తే మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌లను గోదావరి నీటితో నింపొచ్చు. పైన ఉన్న సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్‌లలోనూ నీళ్లు లేవు, వీటికీ కాళేశ్వరమే ఆధారం, మరో ప్రత్యామ్నాయం లేదు అని కేటీఆర్ అన్నారు.

నిర్లక్ష్యం ..

కేసీఆర్ పంచభక్ష పరమాన్నం సిద్ధం చేసి పెడితే నీళ్లు ఎత్తిపోయడానికి ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నీళ్లు కళ్లముందు నుంచి వృథాగా పోతున్నా నేర పూరిత కుట్రతో నీళ్లు ఎత్తిపోయడం లేదని విమర్శించారు. ఇక్కడికి వచ్చిన తర్వాత ఇంజినీర్లతో మాట్లాడామన్న ఆయన కేవలం 30 వేల క్యూసెక్కుల నీరు ఉంటే ఎత్తిపోయవచ్చని తెలిపారని చెప్పారు. 9 లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్నా నీరు ఎత్తిపోయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

వీరులారా వందనం

ద్రాస్‌లో అమరవీరులకు మోదీ ఘన నివాళి

భారత్ - పాక్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు శ్రద్ధాంజలి

ఢిల్లీ, అక్షరదర్బార్ : 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళులర్పించారు. ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా 1999 యుద్ధంలో అమరులైన సైనికులకు మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్గిల్‌లో మనం యుద్ధంలో గెలవడమే కాదు, సత్యం, సంయమనం, బలానికి అద్భుతమైన ఉదాహరణను కూడా అందించామన్నారు. అసత్యం, భీభత్సం సత్యం ముందు ఓడిపోయాయని తెలిపారు. పాకిస్థాన్‌ను లక్ష్యంగా చేసుకుంటూ.. పాకిస్తాన్ గతంలో చేసిన అనైతిక, అవమానకరమైన ప్రయత్నాలన్నిటికీ ఓటమిని ఎదుర్కొంది. అయినప్పటికీ, అది దాని చరిత్ర నుండి నేర్చుకోలేదని విమర్శించారు. మోదీ కంటే ముందు ఆర్మీ చీఫ్ ద్రాస్‌లో అమరవీరులకు నివాళులర్పించారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా..

- 90 రోజుల్లో మరో 30 వేల కొలువులు
- ఏడాది తిరక్కముందే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తం
- చర్చలకు మంత్రులు రెడీ.. మీ అన్నగా నేనూ సిద్ధమే..
- ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరదర్బార్ : ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు శిక్షణ పూర్తి అయిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే శుక్రవారం ఫైర్ మెన్ అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకుపైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామన్నారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వంపై విశ్వాసం కల్పించామని తెలిపారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారన్నారు.